# గురుకులంలో రక్షాబంధన్ వేడుకలు

**విద్యార్థులకు రాఖీలు, మునగ విత్తనాల పంపిణీ**



**మంచిర్యాల జిల్లా, నేటి ప్రభాత సూర్య కాసిపేట, ఆగస్టు 9:**
కాసిపేట సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో శనివారం రక్షాబంధన్ వేడుకలు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సుమారు 550 మంది విద్యార్థులకు రాఖీలు కట్టి, కుటుంబాలకు దూరంగా ఉండే వారికి సోదరభావాన్ని పంచారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ప్రతినిధులు విద్యార్థులతో మమేకమై రాఖీ పండుగ యొక్క ప్రాముఖ్యతను వివరించారు.పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరి పాత్రను గుర్తు చేస్తూ, ప్రతి విద్యార్థికి మునగ విత్తనాన్ని బహుమతిగా అందించారు. మునగ వృక్షం ఆహారపరంగా, ఔషధపరంగా, పర్యావరణపరంగా కలిగే ప్రయోజనాలను వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల సిబ్బంది, లయన్స్ క్లబ్ సభ్యులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# ఘనంగా రక్షాబంధన్ వేడుకలు



**మందమర్రి:నేటి ప్రభాత సూర్య, ఆగష్టు, 9:**
శనివారం సింగరేణి కోలరీస్ కంపెనీ లిమిటెడ్ ( ఎస్ సీ సీ ల్) మందమర్రి ఏరియా జిఎం కార్యాలయంలో రక్షాబంధన్ పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా ఉద్యోగులు ఏరియా జిఎం దేవేందర్‌కు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జిఎం దేవేందర్ రాఖీ పండుగ ప్రాముఖ్యతను వివరించారు. సోదర–సోదరీమణుల మధ్య ఉన్న అనుబంధాన్ని, పరస్పర కాపాడుకునే భావాన్ని ప్రతిబింబించే పండుగగా రక్షాబంధన్ నిలుస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్ఓ టు జిఎం విజయప్రసాద్, కేకే గ్రూప్ ఏజెంట్ రాంబాబు, పలువురు అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ వేడుకలు సింగరేణి ఉద్యోగుల మధ్య స్నేహభావం, సోదరభావాన్ని మరింత బలపరిచినట్లు నిర్వాహకులు తెలిపారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ బెల్లంపల్లి ఆధ్వర్యంలో ఘనంగా రక్షాబంధన్



**మంచిర్యాల జిల్లా: నేటి ప్రభాత సూర్య ఆగష్టు, 9:బెల్లంపల్లి:**
శనివారం రోజున రాఖీ పండుగ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ బెల్లంపల్లి వారి ఆధ్వర్యంలో కాసిపేట గురుకులంలో 550 మంది విద్యార్థులకు, ఉపాధ్యాయులకు రాఖీలు కట్టి, శుభాకాంక్షలు తెలియజేశారు. "నాకు నువ్వు రక్షా %-% నేను నీకు రక్షా మనం ఇద్దరం దేశానికి రక్షా" అంటూ ఉత్సాహంగా రాఖీ కట్టడం జరిగింది. అక్క, చెల్లెలు, కుటుంబ సభ్యులకు దూరంగా ఉంటూ గురుకుల పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు ఆ భావన లేకుండా, రాఖీ కట్టి ఆనందపరిచారు. ప్రతి విద్యార్థికి ఒక మునగ విత్తనం బహుమతిగా ఇస్తూ, పర్యావరణ పరిరక్షణ ప్రాముఖ్యతను వివరించారు. రాఖీ పండుగ యొక్క ప్రత్యేకతను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో లయన్ సెక్రటరీ ఆదర్శ్ వర్ధన్ రాజు, లయన్ జాయింట్ సెక్రటరీ కుక్కల నర్సయ్య, లయన్ పాస్ట్ ప్రెసిడెంట్ వీర్ర సువర్ణ, లయన్ మెంబర్ దేవులపల్లి రాధా, శివ ప్రసాద్, కళాశాల ప్రిన్సిపాల్ సంతోష్, ఉపాధ్యాయులు, ఉపాధ్యయినిలు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన కాంగ్రెస్ నాయకులు

**షాద్ నగర్ నేటి ప్రభాత సూర్య జోన్ ఇంచార్జ్ (ఆగస్టు 9):**
కేశంపేట మండల పరిధిలోని భైరా□న్ పల్లి గ్రామంలో గ్రామ పారిశుద్ధ్య కార్మికులు గాదెకాడి శ్రీను అకస్మాత్తుగా మరణించాడు. విషయం తెలుసుకున్న గ్రామ కాంగ్రెస్ నాయకులు శనివారం గాదెకడి శ్రీను కుటుంబ సభ్యులకు 11వేలు ఆర్థిక సహాయాన్ని అందించారు. గ్రామ నాయకులు ద్వారా తెలుసుకున్న కేశంపేట మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి 5000 ఆర్థిక సహాయం చేశారు. గ్రామ మాజీ సర్పంచ్ రాఘవేందర్ రావు1000 రూపాయలు, అల్వాల మాజీ ఎంపీటీసీ సురేష్ రెడ్డి 2000 రూపాయలు, నరసింహ శర్మ 1000 రూపాయలు, కుమ్మరి రాఘవేందర్ 1000 రూపాయలు, యూత్ కాంగ్రెస్ అఖిల్ 1000 రూపాయలు ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో రాయికంటి కృష్ణయ్య, రామచంద్ర, గాదెకాడి హరిబాబు, గుండెగల వెంకటేష్, సిద్ధు తదితరులు పాల్గొన్నారు.



# కబ్జా గుట్టు దేవుడికేరుక.. మండపం పేరుతో ప్రభుత్వ స్థలం కబ్జాకు యత్నం

**మంచిర్యాల జిల్లా.నేటి ప్రభాత సూర్య ఆగష్టు, 9:**
బెల్లంపల్లి పట్టణ భూడిదగడ్డ బస్తీ లో వినాయకుని షెడ్ నిర్మాణం కోసం అంటూ ఓ నాయకుడు మందమర్రి ఏరియా సింగరేణి అధికారి కి ఫోన్ చేయడంతో 12 పైపులు పంపించారు. ఇక్కడ మొదలైన ఈ వ్యవహారం, ఇప్పుడు అధికార పార్టీలోనూ విభేదాలకు కారణమవుతోంది. వార్డు నంబర్ 21లోని ప్రభుత్వ భూమిలో షెడ్ కట్టడం వెనుక కేవలం మంటపం కాదు, భవిష్యత్లో %+% స్థలంపై ఆధిపత్యం సాధించాలనే ప్రయత్నముందని రాజకీయ వర్గాలు చెప్పుకుంటున్నాయి. ఈ వివాదం ద్వారా స్థానిక నాయకుల బలహీనతలు, బలాలు రెండూ బయటపడుతున్నాయన్న మాట.

**తెరపైకి సింగరేణి పైపుల వ్యవహారం..**
దేవుడి మండపం పేరు చెప్పి ప్రభుత్వ భూమి 170 సర్వే నంబర్ లో వేసిన షెడ్ స్థలం పై ఓ నాయకుడు తెరవెనుక ఉండి తతంగం నడిపిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. దేవుడి మండపం పేరుతో కబ్జా కు పన్నగానికి తెరలేపినట్లు స్థానికంగా చర్చయత్నించిన విషయం తెలియడంతో సామాగ్రిని పైపులను వెంటనే వెనక్కి తీసుకుంటామని సింగరేణి మందమరి ఏరియా జిఎం, ఎం సి పి ఐ యు పార్టీ నాయకులతో



చెప్పడం గమనార్హం.

# ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు





**మంచిర్యాల జిల్లా, ఆగస్టు 9:**
శ్రావణ మాస పౌర్ణమి సందర్భంగా దేశవ్యాప్తంగా రక్షాబంధన్ పండుగను ఆనందంగా జరుపుకుంటారు. ఈ నేపథ్యంలో మందమర్రి పట్టణంలోనూ శనివారం రా ఖీ పౌర్ణమి ఉత్సాహంగా నిర్వహించారు. అక్క చెల్లెళ్లు తమ అన్నదమ్ముల చేతికి ప్రేమతో రాఖీ కట్టి, ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షించారు. అన్న దమ్ములు అక్కాచెల్లెళ్లను కాపాడతామనే బంధం గుర్తుగా బహుమతులు అందించారు.అక్క%-తమ్ముడు, అన్నచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా నిలిచిన ఈ పండుగను చిన్నా పెద్దా అందరూ ఆత్మీయంగా జరుపుకున్నారు. ఇంటింటా సంతోషం, ఆప్యాయత నిండిన దృశ్యాలు కనువిందు చేశాయి. ఈ సందర్భంగా పలువురు రాఖీ శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రత్యేకమైన సందేశాలను పంచుకున్నారు.
"అమ్మ తర్వాత అమ్మవి నువ్వు నాన్న తర్వాత నాన్నవి నువ్వు నన్ను భుజాల మీద ఎత్తుకుని పెంచావు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు!" "అమ్మలో అనురాగం, నాన్నలో ప్రేమ కలగలిపిన బంధం ఇది రక్షాబంధన్ శుభాకాంక్షలు!"

# ఐ హెచ్ ఆర్ సి రాష్ట్ర అధికార ప్రతినిధిగా తీగల శ్రీనివాస్ రావు

**మంచిర్యాల జిల్లా. నేటి ప్రభాత సూర్య ఆగష్టు, 9:**
కేంద్రానికి చెందిన ఉన్నత విద్యావేత్త, సామాజిక సేవకులు, బహుజన ఉద్యమ నాయకులు, మహాత్మా జ్యోతిరావు పూలే నేషనల్ అవార్డు గ్రహీత తీగల శ్రీనివాస్ రావు ని ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ కాన్ఫెడరేషన్ ( ఐ హెచ్ ఆర్ సి ) తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమించారు.ఈ నియామక పత్రాన్ని ఐ హెచ్ ఆర్ సి, ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్, హైకోర్టు న్యాయవాది, ప్రొఫెసర్ డా. వి. ఎల్. రాజు , హైదరాబాద్ బంజారాహిల్స్ రోడ్ నెం. 12లో గల రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో ఆగస్ట్ 8న అందజేశారు.ఈ సందర్భంగా ప్రొఫెసర్ డా. వి. ఎల్. రాజు మాట్లాడుతూ, "ఎస్సి, ఎస్ టి,బి సి, మైనారిటీలు, ఓసి లలో పేదల హక్కుల పరిరక్షణ కోసం, మానవ హక్కుల కోసం, డా. బి. ఆర్. అంబేద్కర్ సిద్ధాంతాల అమలు కోసం కృషి చేయాలి" అన్నారు. అనంతరం తీగల శ్రీనివాస్ రావు మాట్లాడుతూ, "నా పై నమ్మకంతో రాష్ట్ర అధికార






ప్రతినిధిగా నియమించిన ఐ హెచ్ ఆర్ సి, అధ్యక్షులు డా. వి. ఎల్. రాజు కి ధన్యవాదాలు. మానవ హక్కుల పరిరక్షణ కోసం, డా. అంబేద్కర్ ఆలోచనలను విస్తృతంగా ప్రజల్లోకి చేర్చడానికి నా వంతు కృషి చేస్తాను" అని తెలిపారు.

# బండి సంజయ్ రాఖీ పండగ

**ఇంటింటా సంజయ్ అన్న రాఖీ సందడి...**

**ముత్యాల జగన్ రెడ్డి వినూత్న ప్రచారం...**





**కరీంనగర్ (గన్నేరువరం)– నేటి ప్రభాత సూర్య:**
అన్నా చెల్లెల్ల, అక్క తమ్ముళ్ల అనుబంధానికి ప్రతీకగా నిలిచే పండుగ రక్షాబంధన్ శనివారం కరీంనగర్ జిల్లా గన్నే రువరం మండలంలో అన్ని గ్రామాలలో వినూత్నంగా జరిగింది. సాధారణంగా అక్క చెల్లెల్లు అన్న దమ్ములకు రాఖీ కట్టడం పరిపాటి. ఈ మండలంలో మాత్రం బిజెపి మాన కొండూర్ నియోజకవర్గ కన్వీనర్ ఎం జె ఆర్ యువ ఫౌండేషన్ స్థాపకుడు ముత్యాల జగన్ రెడ్డి రాఖీ పండుగను సంజయ్ అన్న రాఖీ పండుగ మార్చాడు. హిందూ బంధువులకు మండలంలోని 16 గ్రామాల ప్రజలకు ప్రతి ఇంటికి ఎం జె ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంజయ్ అన్న రాఖి పేరుతో రాఖీలు , మహాశక్తి ఆలయంలో పూజలు నిర్వహించిన కుంకుమ పసుపు పంపిణీ చేశారు. ప్రతి ఇంటిలో సంజయ్ అన్న రాఖిని అక్క చెల్లెల్లు అన్న దమ్ములకు కట్టి రాఖీ పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ముత్యాల జగన్ రెడ్డి మాట్లాడుతూ హిందూ బంధువులకు సనాతన ధర్మం గొప్పతనాన్ని రాఖీ పండుగ ఔన్నత్యాన్ని మరింత బలంగా తెలియాలని ఈ కార్యక్రమం గత సంవత్సరం నుండి నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ధర్మ ప్రచారం తో పాటు బిజెపి పార్టీ ప్రచారం ఇంటింటా సాగడం బిజెపి పార్టీకి మరింత బలాన్ని చేకూర్చింది.

# ఉత్తరాస్ పల్లిలో బెల్ట్ షాపుల నిర్మూలనకు గ్రామస్థుల సంకల్పం



**షాద్ నగర్ నేటి ప్రభాత సూర్య జోన్ ఇంచార్జ్ (ఆగస్టు9):**
షాద్ నగర్ నియోజకవర్గం కొందుర్గు మండలంలోని ఉత్తరాస్ పల్లి గ్రామంలో మద్యపాన వ్యసనాన్ని అరికట్టే దిశగా కీలక నిర్ణయం తీసుకున్నారు. శనివారం పంచాయతీ కార్యాలయ ఆవరణలో గ్రామ నాయకులు, పెద్దలు, యువత సమావేశమై బెల్ట్ షాపులను పూర్తిగా మూసివేయాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. మద్యం విక్రయం జరిపే వారికి కఠిన చర్యలు తీసుకుంటామని, దానికి రూ.10 లక్షల జరిమానా విధించడంతో పాటు గ్రామ శిక్ష విధానాల ప్రకారం తగిన శిక్షలు ఉంటాయని తెలిపారు. మద్యం విక్రయం జరుగుతున్న విషయాన్ని సమాచారం ఇచ్చే వారికి ప్రోత్సాహకంగా రూ.10 వేల బహుమతి అందజేస్తామని పేర్కొన్నారు. గ్రామ నాయకులు మాట్లాడుతూ … "బెల్ట్ షాపుల ద్వారా మద్యం సులభంగా లభించడం వల్ల యువత ఆరోగ్యం దెబ్బతింటోంది. కుటుంబాలు, సమాజం సమస్యల్లో చిక్కుకుంటోంది. ఈ సమస్యను అరికట్టడం ప్రతి ఒక్కరి బాధ్యత" అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, ప్రజాప్రతినిధులు చురుకుగా పాల్గొని, గ్రామాన్ని మద్యం ముక్తంగా మార్చే సంకల్పం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ఉండి, సమాజ ఆరోగ్యం, శాంతి భద్రత కోసం తీసుకున్న గ్రామ సమిష్టి నిర్ణయంగా తెలిపారు .

# ఘనంగా యువజన కాంగ్రెస్ 65వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**షాద్ నగర్ నేటి ప్రభాత సూర్య జోన్ ఇంచార్జ్ (ఆగస్టు 9) :**
యువజన కాంగ్రెస్ 65వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శనివారం యువజన కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. షాద్ నగర్ అసెంబ్లీ అధ్యక్షులు పులిమామిడి రాజేష్ గౌడ్ ఆధ్వర్యంలో షాద్ నగర్ పట్టణంలో యువజన ఆవిర్భావ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందే మోహన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మోహన్ మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ నాయకులు పటిష్టంగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప ప్రేమ్ , అందే శ్రీకాంత్, ఆమేర్, అనిల్ , మహేష్ , శ్రీదర్ , శివ కుమార్, కుమార్, హరీష్ , డేనియల్ , లడ్డూ సాయి , వెంకట్ చారి , మనోహర్, శ్రీను , సురేష్ ,రవి , లడ్డూ ,ప్రదీప్ ,ర్యాకల శ్రీకాంత్ రాహుల్ , అంకిత్ ,తేజ ,అజయ్, రవి తదితరులు పాల్గొన్నారు.

# వాహన తనిఖీల్లో ఆరు క్వింటాళ్ల నల్ల బెల్లం స్వాధీనం

**చింతపల్లి సబ్ ఇన్స్పెక్టర్ ముత్యాల రామ్మూర్తి**



**చింతపల్లి -నేటి ప్రభాత సూర్య (ఆగస్టు 9)**
అనుమతులు లేకుండా నల్ల బెల్లం తరలిస్తున్న ఆటోను పట్టుబడి చేసి చింతపల్లి ఠాణాకు తరలించిన సంఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారంతేదీ 09.08 2025 శనివారం తెల్లవారుజామున 5 గంటల సమయంలో పక్కా సమా చారం మేరకు సబ్ ఇన్స్పెక్టర్ తన సిబ్బందితో వెళ్లి పోలేపల్లి రాంనగర్ హైవే మీద వాహనాలతనిఖీ నిర్వహిస్తుండగా టిజి11టి1919 గల ట్రాలీ ఆటోలో ఆరు క్వింటాల నల్ల బెల్లం తరలిస్తుండగా స్వాధీనం చేసుకుని, రమావత్ శివకుమార్ అనే వ్యక్తి నివాసం పెళ్లి పాకల గ్రామం కొండమల్లేపల్లి మండలం అత నిపై కేసు నమోదు చేసుకుని, ఆటోను స్టేషన్కు తరలించి దర్యాప్తు చేస్తున్నామని చింతపల్లి సబ్ ఇన్స్పెక్టర్ ముత్యాల రామ్మూర్తి తెలిపారు.

# మందమర్రిలో యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం

**మంచిర్యాల జిల్లా. నేటి ప్రభాత సూర్య ఆగష్టు, 9 మందమర్రి.**
పట్టణంలో శనివారం యూత్ కాంగ్రెస్ 65 వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా కేక్ కోసి యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఆనందంగా జరుపుకున్నారు. ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగాయూత్ కాంగ్రెస్ మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి (ఎలక్టెడ్) నోముల రాజేందర్ గౌడ్, మందమర్రి యూత్ కాంగ్రెస్ మండల వైస్ ప్రెసిడెంట్ (ఎలక్టెడ్ ) మాయ తిరుపతి యాదవ్ మాట్లాడుతూ రాహుల్ గాంధీ ని ప్రధానమంత్రి ని చేయడంలో యూత్ కాంగ్రెస్ కీలక పాత్ర పోషిస్తుందన్నారు. పార్టీని మరింత బలోపేతం చేసి పెద్దపల్లి పార్లమెంట్ స్థానంతో పాటు చెన్నూర్ అసెంబ్లీ స్థానాన్ని మరోసారి గెలిపించుకొని తీరుతా మన్నారు. రాబోయే సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసి ఎలక్షన్లో యూత్ కాంగ్రెస్ కు అవకాశాలు అందివస్తే పోటీచేసి తీరుతామన్నారు. అదే విదంగా స్థానిక ఎన్నికల్లో ప్రతి అభ్యర్థిని కూడా



గెలిపించుకొని తీరుతామన్నారు. అనంతరం పలువురు సీనియర్ నాయకులను యూత్ కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న షాహిద్, భుక్య రాజేష్ నాయక్, జావిద్, చెప్పకుర్తిశశిధర్, రామసాని సురేందర్, చిలుములమహేష్, ధనక్ సూరజ్, ధనక్ రాజేష్, జక్కుల తిరుపతి, కెక్కర్ల శ్రావణ్, మొగిలి నరేందర్, గెల్లు ప్రవీణ్, వికాస్, గట్టు అంకుష్, శ్రీను, మల్లేష్, సునీల్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు

## వధూవరులను ఆశీర్వదించిన సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వెస్లీ, డి, జి



**యాచారం నేటి ప్రభాత సూర్య( ఆగస్టు 09):**



రంగారెడ్డి జిల్లా, యాచారం మండలం, ధర్మన్నగూడ గ్రామానికి చెందిన , యాచారం మాజీ వైస్ ఎంపీపీ ముక్కెర శ్రీమన్నారాయణ ఏకైక కుమార్తె క్రాంతి,, నర్సిపుడు వధూవరుల వివాహం యాచారం మండల కేంద్రం లో సాయి శరణం ఫంక్షన్ హాల్ లో అంగరంగ వైభవంగా వివాహం జరిగింది. శని వారం ఈ వివాహానికి సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డిజి నర్సింహారావు, సిపిఎం జిల్లా కార్యదర్శి పగుడాల యాదయ్య, కార్య దర్శి వర్గ సభ్యులు బోడ సామెల్, కందుకూరి జగన్, బి మధుసూదన్ రెడ్డి, దుబ్బాక రామచందర్, మాజీ వైస్ ఎంపీపీ శేఖర్ రెడ్డి, వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించారు. జీవిత దాంపత్యం బాగుండాలని వారు కోరారు. వధూవరులు ఇద్దరు వైద్యులే కావడంతో ఐఏఎస్ అధికారులు, తన తోటి నిర్వహిస్తున్న వైద్యులు పెద్ద సంఖ్యలో హాజరు. ఈ కార్యక్రమంలో ఆలంపల్లి నరసింహ, పెరుమండ్ల అంజయ్య, పెంద్యాల బ్రహ్మయ్య, వెంకటేష్, పురుషోత్తం, అమీర్పేట్ మల్లేష్, మాజీ సర్పంచ్ మండల భాషయ్య, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పండుగ పూట విషాద ఘటన

**హాస్టల్లో ఉన్న కూతుర్ని చూసేందుకు వెళుతూ**

**బైక్ పై కింద పడ్డ మహిళ**

**షాబాద్: నేటి ప్రభాత సూర్య ఆగస్టు 9 (చేర్లగూడెం సురేందర్)**



ఫరూఖ్ నగర్ మండలం చించోడు గ్రామానికి చెందిన దంపతులు షాద్ గర్ నుండి షాబాద్‌కు వెళ్లే మార్గంలో కుర్వగూడ గ్రామం దగ్గర బైక్ అదుపుతప్పి కింద పడ్డ ఘటన చోటు చేసుకుంది .ఈరోజు మధ్యాహ్నం షాబాద్ హాస్టల్లో చదువుకుంటున్న తమ కూతుర్ని చూసేందుకు బయలుదేరిన సుగుణ అనే మహిళ మార్గ మధ్య లో ఆకస్మాత్తుగా కింద పడిపోయింది. తక్షణమే రక్షించేందుకు అక్కడ ఉన్న స్థానికులు సహాయం చేయ డానికి ముందుకు వచ్చారు 108 కు ఫోన్ చేయగా అందుబాటులో లేకపోవడంతో రోడ్డుపై వెళ్తున్న వ్యక్తి తన కారు ఆపి అందులో ఎక్కించుకొని షాద్ గర్ ఆసుపత్రికి తీసుకెళ్లారు .దీంతో ఆయనకు ప్రజలు వెంటనే స్పందించి వాహనాన్ని ఆపి సహాయకుల సాయంతో మహిళను జాగ్రత్తగా కారులో ఎక్కించుకొని ఆసుపత్రికి తరలించారు కీలక పాత్ర పోషించిన కారు వ్యక్తిని స్థానికులు హృదయపూర్వకంగా అభినందించారు ఇలాంటి సందర్భంలో సహాయం చేయడానికి ప్రతి ఒక్కరు ఆదర్శం కావాలని స్థానికులు చెబుతున్నారు.

## అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక రాఖీ పౌర్ణమి



**యాచారం నేటి ప్రభాత సూర్య ( ఆగస్టు 09):**

అన్నాచెల్లెళ్లకు, అక్క తమ్ముళ్లకు మధ్యన ప్రేమానురాగాలుగా సూచిక ఈ పండుగను తెలియజేస్తుంది. అన్న, తమ్మునికి గాని ప్రేమ సూచకగా చౌదరి కట్టే రాఖీ అని ఈ రాఖీ పండుగ తెలియజేస్తుంది. రాఖీ అనగా రక్షాబంధన్, అక్క చెల్లెల్లు సోదరుల ఇంటికి వెళ్లి , తన సోదరునికి ముందుగా కుంకుమ బొట్టు పెట్టి, సోదరులు రాఖీ కట్టి అక్షింతలు వేసి ఆశీర్వదిస్తారు. తర్వాత నివాళులు అర్పిస్తారు. ఎందుకంటే అన్నా చెల్లెలు అనుబంధానికి ఏ కష్టం వచ్చినా, రక్షణగా ఉండాలని, తోడబుట్టులు బాగుండాలని ఆశీర్వదించడమే ఈ పండుగను ఎక్కడెక్కడ ఉన్న తన అమ్మగారింటికి అక్కాచెల్లెళ్లు , అన్నదమ్ముల తో ఈ పండుగను ఘనంగా జరుపుకుంటారు. హిందువులలో పవిత్ర పండుగని గుర్తిస్తారు. ఈ రాఖీ పండుగను యాచారం మండలంలో అన్ని గ్రామాలలో ఘనంగా నిర్వహించారు.



## ఆంధ్రప్రభ రిపోర్టర్ ఎట్టి లక్ష్మయ్యను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

- ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో ఘనంగా జన్మదిన వేడుకలు
- కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి
- స్థానిక ఎన్నికల్లో సర్పంచు , ఎంపీటీసీ కైవాసం





**యాచారం నేటి ప్రభాత సూర్య ( ఆగస్టు 09):**

యాచారం ఆంధ్రప్రభ రిపోర్టర్, సీనియర్ జర్నలిస్టు, మాజీ వార్డు సభ్యులు, బడుగు బలహీన వర్గాల కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఏట్టి లక్ష్మయ్య జన్మదిన వేడుకల సందర్భంగా, నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ తొర్రూర్ కార్యాలయంలో ఎమ్మెల్యే రంగారెడ్డి సమక్షంలో, మొండి గౌరెల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే రంగారెడ్డి లక్ష్మయ్యను శాలువాతో సన్మానించి, కేకు కట్ చేసి, తినిపించి ఆశీర్వదించారు. మొండి గౌరెల్లి గ్రామానికి కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు. ఆ గ్రామ అభివృద్ధికి అండర్ డ్రైనేజ్, సీసీ రోడ్ల పనులకు 30 లక్షలు నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. వచ్చే స్థానిక ఎన్నికల్లో సర్పంచ్, ఎంపిటిసి, వార్డు సభ్యులు గెలుపు దిశగా పనిచేయాలని కాంగ్రెస్ పార్టీ కార్య కర్తలకు సమీక్ష చేశారు. ఎట్టి లక్ష్మయ్య మాట్లాడుతూ... నా జన్మదిన వేడుకలు ఎమ్మెల్యే సమక్షంలో జరుపుకోవడం ఆయన ఆనందం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే రంగారెడ్డి చెప్పిన సూచనలు మేరకు కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ఎమ్మెల్యేకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు గుర్రం రాజేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఎడెల్లి యాదయ్య, మాజీ వార్డు సభ్యులు ముత్యాల రెడ్డి, సంఘం రవి, ఎట్టి యాదయ్య, గుర్రం రఘు మా రెడ్డి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎట్లా ఎర్రవల్లి గ్రామంలో బిజెపి బూత్ సమావేశం



**పోలింగ్ బూత్ 225లో రాజు యాదవ్ అధ్యక్షత - ఎన్నికల వ్యూహంపై చర్చలు**

**కార్యకర్తలకు ఉత్సాహం**

**షాబాద్: నేటి ప్రభాత సూర్య. ఆగస్టు 9 (చేర్లగూడెం సురేందర్)**

షాబాద్ మండలం ఎట్ల ఎర్రవల్లి గ్రామంలో బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో పోలింగ్ బూత్ నంబర్ 225 సమావేశం శనివారం ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి రాజు యాదవ్ అధ్యక్షత వహించారు. రాబోయే ఎన్నికల నేపథ్యంలో గ్రామస్థాయిలో పార్టీ బలం పెంచుకునేందుకు వ్యూహాలు సమావేశంలో చర్చించబడ్డాయి. ప్రతి ఓటర్ ని వ్యక్తిగతంగా కలవడం బిజెపి ప్రభుత్వం సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించడం ఓటింగ్ శాతం పెంచడం వంటి అంశాలపై మార్గదర్శకాలు ఇచ్చారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కౌన్సిల్ సభ్యులు పి.సతీష్ రెడ్డి బీజేపీ మండలం ప్రధాన కార్యదర్శి రాజీవ్ రెడ్డి .శక్తి కేంద్రం ఇంచార్జ్ ప్రశాంత్ గారు హాజరయ్యారు. బిజెపిని మరింత బలోపేతం చేయాలని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎర్రవల్లి గ్రామ సర్పంచ్ ఎంపీటీసీ వార్డు మెంబర్లను గెలిపించాలని గ్రామాన్ని అభివృద్ధి చేయాలని సతీష్ రెడ్డి గారు పిలుపునిచ్చారు. ఇందులో బిజెపి సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బంధాలను బలపరిచే సాంప్రదాయం “రాఖీ పండుగ”

**షాబాద్: నేటి ప్రభాత సూర్య (ఆగస్టు 9)**



రాఖీ పండుగ సందర్భంగా ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా సోదరులు సోదరీమణులు ఆనందంగా ఉత్సవాలు జరుపుకున్నారు ఉదయం నుంచి మార్కెట్లు దుకాణాలు రాఖీలతో కలగాలాడాయి. సోదరీమణులు సోదరుల చేతులకు రాఖీలు కట్టి ఆయురారోగ్యాలు కోరుతూ మిఠాయిలు తినిపించారు. సోదరులు బహుమతులు ఇచ్చి పరస్పరం సంతోషాలు పంచుకున్నారు. పాత కాలం నుంచి వస్తున్న ఆచారాన్ని చిన్నారులు యువ తరం కూడా ఉత్సాహంగా పాటించడం విశేషం ఈ పండుగ సందర్భంగా ఇళ్లల్లో పూజలు హారతులు మిఠాయిలతో సంతోషకరమైన వాతావరణం నెలకొన్నది సామాజిక సమైక్యత సోదర భావం పరస్పర గౌరవం పెంపొందించేలా ఈపండుగను జరుపుకున్నారు.

## చెరగని బంధం అన్న చెల్లెల అనుబంధం

**మున్సిపాలిటీ ప్రజలందరికీ రాఖీ పండుగ శుభాకాంక్షలు**

**మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్**



**కొత్తూరు, ప్రభాత సూర్య (ఆగస్టు 9)**

కాలం మారినా దూరం పెరిగినా,చెరగని బంధం.. అన్నా చెల్లెలు అనుబంధం. అన్నా,చెల్లెలు అక్కాతమ్ముళ్ల అనురాగాలకు ఆప్యాయతలకు ప్రతీక రాఖీ పండుగ అని మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్ అన్నారు. శనివారం రాఖీ పౌర్ణమి సందర్భంగా కొత్తూరు మున్సిపాలిటీలో చైర్ పర్సన్ లావణ్య నివాసంలో అక్క యశోద దేవేందర్ యాదవ్ కు రాఖీ కట్టి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. జీవితంలో తనకు ఎల్లవేళలా రక్షగా ఉండాలని, సాధకబాధకాల్లో తోడుగా నిలవాలని అక్క చెల్లెలు అన్నదమ్ములకు రాఖీ కట్టడం ఆనవాయితీగా వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బాతుక పవన్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత: ఏఈ రమేష్ గౌడ్



**కొత్తూరు, ప్రభాత సూర్య (ఆగస్టు 09)**

కొత్తూరు మున్సిపాలిటీలో నేడు ఉదయం 10:30 గంటల నుండి మధ్యా హ్నం 1.గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ రమేష్ గౌడ్ తెలిపారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ 11%ఎజ% విద్యుత్ ఉపకేంద్రంలో మరమ్మత్తులు కారణంగా విద్యుత్ సరఫరా నిలిపి వేయడం జరుగు తుందని తెలియ జేశారు. కొత్తూరు మున్సిపాలిటీ ప్రజలందరూ సహ కరించాలని ఆయన కోరారు.

## గురునానక్ విద్యాసంస్థల్లో 21వ గ్రాడ్యుయేషన్, ప్లేసెమెంట్ డే

**ఇబ్రహీంపట్నం -నేటి ప్రభాత సూర్య, జోన్ ఇన్చార్జ్ (ఆగస్టు 9)**



గురు నానక్ విద్యాసంస్థలో శనివారం 21 వ గ్రాడ్యుయేషన్, ప్లేసెమెంట్ డే, పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. గురు నానక్ విద్యాసంస్థలైన జి.ఎన్.ఐ.టి.సి మరియు జి.ఎన్.ఐ.టి నుండి సుమారు 1970 మంది పట్టభద్రులైన విద్యార్థులకు మెరిట్ సర్టిఫికెట్స్ ను, డిగ్రీ పట్టాలను బహుకరించడం జరిగింది. బ్యాచిలర్ డిగ్రీ, మాస్టర్స్ డిగ్రీ కోర్స్ లకు గాను ప్రధమ మరియు ద్వితీయ స్థానాలు పొందిన గ్రాడ్యుయేట్లకు 54 గోల్డ్ మరియు సిల్వర్ మెడల్స్ ను బహుకరించారు.

సుమారు 205 కు పైగా బహుళ జాతి కంపెనీలలో ఆన్ అండ్ ఆఫ్ క్యాంపస్ సెలెక్షన్స్ ద్వారా ఉద్యోగాలు పొందిన సుమారు 1679 మంది విద్యార్థులకు గురు నానక్ విద్యా సంస్థల యాజమాన్యం ఉద్యోగ నియామక పత్రాలను, ప్రశంసా పత్రాలను అందచేశారు. ఈ సందర్భంగా విద్యా సంస్థల ప్లేసెమెంట్ విభాగ అధికారులు వివిధ సంస్థలలో ఉద్యోగాలు పొందిన విద్యార్థుల జాబితా విడుదల చేస్తూ వారిని ఎంపిక చేసిన సంస్థలైన ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ మరియు మెకానికల్ ఇంజనీరింగ్ నుండి 153 మంది విద్యార్థులను దూత్ ట్రాన్స్మిషన్ సంస్థ వారు, ఏ.ఎస్.సి ఇంటర్నేషనల్ 60, శక్తి ఆటో కంపోనెంట్స్ 80, రియల్ పేజ్ 35, ము-సిగ్మా 22, యూ ఎస్ టి గ్లోబల్ 39, ఫ్రాంటియర్ ఎనర్జీస్ -31, ఇన్ఫోసిస్ 31, ఎల్ టి ఐ మైండ్ ట్రీ 50, మెడ్ ప్లస్ 27, ఎం ఎస్ ఎన్ లాబొరేటరీస్ 35, హెచ్ సి ఎల్ 27, సి టి ఎస్-55, ఎన్ టి టి డేటా-15, రాయల్ ఎన్ఫీల్డ్ 13, ఎస్%ఆ%పి గ్లోబల్ 15, మొడాక్ అనలిటిక్స్ 14 కంపెనీల వివరాలు తెలియచేసారు. ఏం-సిగ్మా ద్వారా ప్యాకేజీ 30 లక్షలు, వివనోవేషన్ ద్వారా 20 లక్షలు, మరియు రియల్‌పేజ్ ద్వారా 10 లక్షల ప్యాకేజీలు ఇంజనీరింగ్ విద్యార్థులకు, ఎం బి ఏ లో మిలికల్ ఇంజనీరింగ్ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా 6.6 లక్షల ప్యాకేజీ, ఫార్మసీ లో డాబర్ ద్వారా 5 లక్షల ప్యాకేజీ, 4.5 లక్షల ప్యాకేజీ హెడ్ డి ఎఫ్ సి లైఫ్ మరియు డాక్టర్ రెడ్డీస్ లాబొరేటరీస్ ద్వారా అత్యధిక ప్యాకేజీలలో విద్యార్థులు చేరినట్టు తెలిపారు. ఇదే సదరంర్భంలో విద్యార్థుల్లో నూతన ఆవిష్కరణల దిశగా మరియు వారి నైపుణ్యాలను పెంపొందించడానికి హనీవెల్, జిరో ల్యాబ్స్, శాప్, పెగా సిస్టమ్స్, గరుడ ఏరోస్పేస్, హెచ్ సి ఎల్ టెక్, విప్రో, కాగ్నిజెంట్, ఆల్టెయిర్, ఎడ్యుస్కిల్స్ లతో గురు నానక్ విద్యా సంస్థలు ఒప్పందాలు (ఏం ఓ యూ) లు కుదుర్చుకున్నాయి.

గురునానక్ సంస్థల వైస్-ఛైర్మెన్, గురు నానక్ యూనివర్సిటీ ఛాన్సలర్ సర్దార్ గగన్‌దీప్ సింగ్ కోహ్లి ముఖ్య అతిధిగా ఈ కార్యక్రమానికి విచ్చేసి స్వర్గస్తులైన గురు నానక్ విద్యా సంస్థల వ్యవస్థాపక చైర్మన్ సర్దార్ తవీందర్ సింగ్ కోహ్లీ జ్ఞాపకార్థం ప్రతి డిపార్ట్మెంట్ నుండి మెరిట్ సాధించిన మొదటి ఇద్దరు విద్యార్థులకు గోల్డ్ మరియు సిల్వర్ మెడల్స్ ను బహుకరించిన తరువాత విద్యార్థులను వారి తల్లి తండ్రులను ఉద్దేశించి మాట్లాడుతూ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకున్న విద్యార్థులను అభినందిస్తూ వారి విజయవం తమైన సంతృప్తికరమైన భవిష్యత్తుకు శుభాకాంక్షలు తెలిపారు.

గురునానక్ సంస్థల మేనేజింగ్ డైరెక్టర్, గురునానక్ విశ్వవిద్యాలయ ఉప కులపతి డాక్టర్ హెచ్.ఎస్. సైని గ్రాడ్యుయేట్లను అభినందిస్తూ ఈ స్నాతకోత్సవం గొప్ప గర్వ కారణమని, వారి వృత్తి జీవితంలో ఒక ఉత్తేజకరమైన నూతన ప్రయాణానికి నాంది అని వ్యాఖ్యానించారు. అర్హత కలిగిన విద్యార్థుల్లో ఎక్కువ మంది ఇప్పటికే ప్రఖ్యాత బహుళజాతి కంపెనీలలో నియామకాలు పొందారని, ఇది తమ విద్యా సంస్థలు అందించే విద్యా నైపుణ్యం మరియు కెరీర్ సంసిద్ధతను ప్రతిబింబిస్తుందని ఆయన తెలియచేసారు.

ప్రముఖ కార్పొరేట్ సంస్థలైన న్యూ మార్క్ మరియు కాంటర్ ఫిట్జ్‌గెరాల్డ్‌లో కంట్రీ హెడ్ మరియు ఎగ్జిక్యూటివ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ నెడ్ మోడీ మరియు హైద్రాబాద్ మెట్రో రైల్ ను నిర్వహిస్తున్న కియోలిస్ హైదరాబాద్, చీఫ్ హ్యూమన్ రిసోర్స్ ఆఫీసర్ డాక్టర్ రీనా దాస్ కార్యక్రమానికి హాజరై “టెక్నాలజీ మాత్రమే మార్పును తీసుకురాలేదని యువ గ్రాడ్యుయేట్ల సృజనాత్మకతే మార్పును తీసుకువస్తుందని అని వారి అభిప్రాయాలను వ్యక్తపరిచారు. నైపుణ్యాభివృద్ధి అనేది వారి కెరీర్‌లను మెరుగైన రీతిలో తీర్చిదిద్దే నిరంతర ప్రక్రియ కాబట్టి, విద్యార్థులు తమ నైపుణ్యాలను నిరంతరం పెంచుకోవాలని, మెరుగుపరుచుకోవాలని వారు సూచించారు. డైరెక్టర్ డాక్టర్ ఎస్. శ్రీనాథ రెడ్డి, డైరెక్టర్ డాక్టర్ సంజీవ్ శ్రీవాస్తవ, ప్రిన్సిపాల్ , డాక్టర్ కొడుగంటి వెంకటరావు, అసోసియేట్ డైరెక్టర్ డాక్టర్ రిషి సయాల్, అసోసియేట్ డైరెక్టర్, డాక్టర్ హరూన్ రషీద్, డైరెక్టర్ ఆర్, డి, డాక్టర్ ఎస్ వి రంగనాయకులు, అసోసియేట్ డైరెక్టర్ డాక్టర్మ బి కేదార్నాథ్, డాక్టర్ బి సంతోష్ కుమార్ ఇతర విభాగ అధిపతులు సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు.



TGTEL/25/A0784
నేటి ప్రభాత సూర్య
తెలుగు దిన పత్రిక
www.prabhatasurya.com

## గురుకులంలో రక్షాబంధన్ వేడుకలు

### విద్యార్థులకు రాఖీలు, మునగ విత్తనాల పంపిణీ



**మంచిర్యాల జిల్లా, నేటి ప్రభాత సూర్య కాసిపేట, ఆగస్టు 9:**
కాసిపేట సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో శనివారం రక్షాబంధన్ వేడుకలు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సుమారు 550 మంది విద్యార్థులకు రాఖీలు కట్టి, కుటుంబాలకు దూరంగా ఉండే వారికి సోదరభావాన్ని పంచారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ప్రతినిధులు విద్యార్థులతో మమేకమై రాఖీ పండుగ యొక్క ప్రాముఖ్యతను వివరించారు.పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరి పాత్రను గుర్తు చేస్తూ, ప్రతి విద్యార్థికి మునగ విత్తనాన్ని బహుమతిగా అందించారు. మునగ వృక్షం ఆహారపరంగా, ఔషధపరంగా, పర్యావరణపరంగా కలిగే ప్రయోజనాలను వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల సిబ్బంది, లయన్స్ క్లబ్ సభ్యులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## ఘనంగా రక్షాబంధన్ వేడుకలు



**మందమర్రి:నేటి ప్రభాత సూర్య, ఆగష్టు, 9:**
శనివారం సింగరేణి కోలరీస్ కంపెనీ లిమిటెడ్ ( ఎస్ సీ సీ ఎల్) మందమర్రి ఏరియా జిఎం కార్యాలయంలో రక్షాబంధన్ పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా ఉద్యోగులు ఏరియా జిఎం దేవేందర్‌కు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జిఎం దేవేందర్ రాఖీ పండుగ ప్రాముఖ్యతను వివరించారు. సోదర–సోదరీమణుల మధ్య ఉన్న అనుబంధాన్ని, పరస్పర కాపాడుకునే భావాన్ని ప్రతిబింబించే పండుగగా రక్షాబంధన్ నిలుస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్ఓ టు జిఎం విజయప్రసాద్, కేకే గ్రూప్ ఏజెంట్ రాంబాబు, పలువురు అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ వేడుకలు సింగరేణి ఉద్యోగుల మధ్య స్నేహభావం, సోదరభావాన్ని మరింత బలపరిచినట్లు నిర్వాహకులు తెలిపారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ బెల్లంపల్లి ఆధ్వర్యంలో ఘనంగా రక్షాబంధన్



**మంచిర్యాల జిల్లా: నేటి ప్రభాత సూర్య ఆగష్టు, 9:బెల్లంపల్లి:**
శనివారం రోజున రాఖీ పండుగ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ బెల్లంపల్లి వారి ఆధ్వర్యంలో కాసిపేట గురుకులంలో 550 మంది విద్యార్థులకు, ఉపాధ్యాయులకు రాఖీలు కట్టి, శుభాకాంక్షలు తెలియజేశారు. "నాకు నువ్వు రక్షా %-% నేను నీకు రక్షా మనం ఇద్దరం దేశానికి రక్షా" అంటూ ఉత్సాహంగా రాఖీ కట్టడం జరిగింది. అక్క, చెల్లెలు, కుటుంబ సభ్యులకు దూరంగా ఉంటూ గురుకుల పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు ఆ భావన లేకుండా, రాఖీ కట్టి ఆనందపరిచారు. ప్రతి విద్యార్థికి ఒక మునగ విత్తనం బహుమతిగా ఇస్తూ, పర్యావరణ పరిరక్షణ ప్రాముఖ్యతను వివరించారు. రాఖీ పండుగ యొక్క ప్రత్యేకతను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో లయన్ సెక్రటరీ ఆదర్శ వర్ధన్ రాజు, లయన్ జాయింట్ సెక్రటరీ కుక్కల నర్సయ్య, లయన్ పాస్ట్ ప్రెసిడెంట్ వీర్ర సువర్ణ, లయన్ మెంబర్ దేవులపల్లి రాధా, శివ ప్రసాద్, కళాశాల ప్రిన్సిపాల్ సంతోష్, ఉపాధ్యాయులు, ఉపాధ్యయినిలు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన కాంగ్రెస్ నాయకులు

**షాద్ నగర్ నేటి ప్రభాత సూర్య జోన్ ఇంచార్జ్ (ఆగష్టు 9):**
కేశంపేట మండల పరిధిలోని భైర్ఖాన్ పల్లి గ్రామంలో గ్రామ పారిశుద్ధ్య కార్మికులు గాదెకాడి శ్రీను అకస్మాత్తుగా మరణించాడు. విషయం తెలుసుకున్న గ్రామ కాంగ్రెస్ నాయకులు శనివారం గాదెకడి శ్రీను కుటుంబ సభ్యులకు 11వేలు ఆర్థిక సహాయాన్ని అందించారు. గ్రామ నాయకులు ద్వారా తెలుసుకున్న కేశంపేట మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి 5000 ఆర్థిక సహాయం చేశారు. గ్రామ మాజీ సర్పంచ్ రాఘవేందర్ రావు1000 రూపాయలు, అల్వాల మాజీ ఎంపీటీసీ సురేష్ రెడ్డి 2000 రూపాయలు, నరసింహ శర్మ 1000 రూపాయలు, కుమ్మరి రాఘవేందర్ 1000 రూపాయలు, యూత్ కాంగ్రెస్ అఖిల్ 1000 రూపాయలు ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో రాయికంటి కృష్ణయ్య, రామచంద్ర, గాదెకాడి హరిబాబు, గుండెగల వెంకటేష్, సిద్దు తదితరులు పాల్గొన్నారు.



## కబ్జా గుట్టు దేవుడికేరుక..

## మండపం పేరుతో ప్రభుత్వ స్థలం కబ్జాకు యత్నం

**మంచిర్యాల జిల్లా.నేటి ప్రభాత సూర్య ఆగష్టు, 9:**
బెల్లంపల్లి పట్టణ భూడిదగడ్డ బస్తీ లో వినాయకుని షెడ్ నిర్మాణం కోసం అంటూ ఓ నాయకుడు మందమర్రి ఏరియా సింగరేణి అధికారి కి ఫోన్ చేయడంతో 12 పైపులు పంపించారు. ఇక్కడ మొదలైన ఈ వ్యవహారం, ఇప్పుడు అధికార పార్టీలోనూ విభేదాలకు కారణమవుతోంది. వార్డు నంబర్ 21లోని ప్రభుత్వ భూమిలో షెడ్ కట్టడం వెనుక కేవలం మంటపం కాదు, భవిష్యత్లో %+% స్థలంపై ఆధిపత్యం సాధించాలనే ప్రయత్నముందని రాజకీయ వర్గాలు చెప్పుకుంటున్నాయి. ఈ వివాదం ద్వారా స్థానిక నాయకుల బలహీనతలు, బలాలు రెండూ బయటపడుతున్నాయన్న మాట.

**తెరపైకి సింగరేణి పైపుల వ్యవహారం..**
దేవుడి మండపం పేరు చెప్పి ప్రభుత్వ భూమి 170 సర్వే నంబర్ లో వేసిన షెడ్ స్థలం పై ఓ నాయకుడు తెరవెనుక ఉండి తతంగం నడిపిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. దేవుడి మండపం పేరుతో కబ్జా కు పన్నగానికి తెరలేపినట్లు స్థానికంగా చర్చయత్నించిన విషయం తెలియడంతో సామాగ్రిని పైపులను వెంటనే వెనక్కి తీసుకుంటామని సింగరేణి మందమరి ఏరియా జిఎం, ఎం సి పి ఐ యు పార్టీ నాయకులతో



చెప్పడం గమనార్హం.

## ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు



**మంచిర్యాల జిల్లా, ఆగస్టు 9:**
శ్రావణ మాస పౌర్ణమి సందర్భంగా దేశవ్యాప్తంగా రక్షాబంధన్ పండుగను ఆనందంగా జరుపుకుంటారు. ఈ నేపథ్యంలో మందమర్రి పట్టణంలోనూ శనివారం రా ఖీ పౌర్ణమి ఉత్సాహంగా నిర్వహించారు. అక్క చెల్లెళ్లు తమ అన్నదమ్ముల చేతికి ప్రేమతో రాఖీ కట్టి, ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షించారు. అన్న దమ్ములు అక్కాచెల్లెళ్లను కాపాడతామనే బంధం గుర్తుగా బహుమతులు అందించారు.అక్క%-తమ్ముడు, అన్నచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా నిలిచిన



ఈ పండుగను చిన్నా పెద్దా అందరూ ఆత్మీయంగా జరుపుకున్నారు. ఇంటింటా సంతోషం, ఆప్యాయత నిండిన దృశ్యాలు కనువిందు చేశాయి. ఈ సందర్భంగా పలువురు రాఖీ శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రత్యేకమైన సందేశాలను పంచుకున్నారు.
"అమ్మ తర్వాత అమ్మవి నువ్వు నాన్న తర్వాత నాన్నవి నువ్వు నన్ను భుజాల మీద ఎత్తుకుని పెంచావు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు!" "అమ్మలో అనురాగం, నాన్నలో ప్రేమ కలగలిపిన బంధం ఇది రక్షాబంధన్ శుభాకాంక్షలు!"

## ఐ హెచ్ ఆర్ సి రాష్ట్ర అధికార ప్రతినిధిగా తీగల శ్రీనివాస్ రావు

**మంచిర్యాల జిల్లా. నేటి ప్రభాత సూర్య ఆగష్టు, 9:**
కేంద్రానికి చెందిన ఉన్నత విద్యావేత్త, సామాజిక సేవకులు, బహుజన ఉద్యమ నాయకులు, మహాత్మా జ్యోతిరావు పూలే నేషనల్ అవార్డు గ్రహీత తీగల శ్రీనివాస్ రావు ని ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ కాన్ఫెడరేషన్ ( ఐ హెచ్ ఆర్ సి ) తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమించారు.ఈ నియామక పత్రాన్ని ఐ హెచ్ ఆర్ సి, ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్, హైకోర్టు న్యాయవాది, ప్రొఫెసర్ డా. వి. ఎల్. రాజు , హైదరాబాద్ బంజారాహిల్స్ రోడ్ నెం. 12లో గల రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో ఆగస్ట్ 8న అందజేశారు.ఈ సందర్భంగా ప్రొఫెసర్ డా. వి. ఎల్. రాజు మాట్లాడుతూ, "ఎస్సి, ఎస్ టి,బి సి, మైనారిటీలు, ఓసి లలో పేదల హక్కుల పరిరక్షణ కోసం, మానవ హక్కుల కోసం, డా. బి. ఆర్. అంబేద్కర్ సిద్ధాంతాల అమలు కోసం కృషి చేయాలి" అన్నారు. అనంతరం తీగల శ్రీనివాస్ రావు మాట్లాడుతూ, "నా పై నమ్మకంతో రాష్ట్ర అధికార





ప్రతినిధిగా నియమించిన ఐ హెచ్ ఆర్ సి, అధ్యక్షులు డా. వి. ఎల్. రాజు కి ధన్యవాదాలు. మానవ హక్కుల పరిరక్షణ కోసం, డా. అంబేద్కర్ ఆలోచనలను విస్తృతంగా ప్రజల్లోకి చేర్చడానికి నా వంతు కృషి చేస్తాను" అని తెలిపారు.

## బండి సంజయ్ రాఖీ పండగ

### ఇంటింటా సంజయ్ అన్న రాఖీ సందడి...

### ముత్యాల జగన్ రెడ్డి వినూత్న ప్రచారం...



**కరీంనగర్ (గన్నేరువరం)– నేటి ప్రభాత సూర్య:**
అన్నా చెల్లెల్ల, అక్క తమ్ముళ్ల అనుబంధానికి ప్రతీకగా నిలిచే పండుగ రక్షాబంధన్ శనివారం కరీంనగర్ జిల్లా గన్నే రువరం మండలంలో అన్ని గ్రామాలలో వినూత్నంగా జరిగింది. సాధారణంగా అక్క చెల్లెల్లు అన్న దమ్ములకు రాఖీ కట్టడం పరిపాటి. ఈ మండలంలో మాత్రం బిజెపి మాన కొండూర్ నియోజకవర్గ కన్వీనర్ ఎం జె ఆర్ యువ ఫౌండేషన్ స్థాపకుడు ముత్యాల జగన్ రెడ్డి రాఖీ పండుగను సంజయ్ అన్న రాఖీ



పండుగ మార్చాడు. హిందూ బంధువులకు మండలంలోని 16 గ్రామాల ప్రజలకు ప్రతి ఇంటికి ఎం జె ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంజయ్ అన్న రాఖీ పేరుతో రాఖీలు , మహాశక్తి ఆలయంలో పూజలు నిర్వహించిన కుంకుమ పసుపు పంపిణీ చేశారు. ప్రతి ఇంటిలో సంజయ్ అన్న రాఖీని అక్క చెల్లెల్లు అన్న దమ్ములకు కట్టి రాఖీ పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ముత్యాల జగన్ రెడ్డి మాట్లాడుతూ హిందూ బంధువులకు సనాతన ధర్మం గొప్పతనాన్ని రాఖీ పండుగ ఔన్నత్యాన్ని మరింత బలంగా తెలియాలని ఈ కార్యక్రమం గత సంవత్సరం నుండి నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ధర్మ ప్రచారం తో పాటు బిజెపి పార్టీ ప్రచారం ఇంటింటా సాగడం బిజెపి పార్టీకి మరింత బలాన్ని చేకూర్చింది.











**రంగా రెడ్డి–నేటి ప్రభాత సూర్య:**
అన్నా చెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక అయిన రాఖీ పండు గను జిల్లావ్యాప్తంగా శనివారం ఘనంగా నిర్వహించు కున్నారు. ప్రతి కుటుంబంలో అక్కాచెల్లెళ్లు సోదరులకు రాఖీలు కట్టి స్వీట్లు తినిపించి ఆశీర్వదించారు .

## ఘనంగా యువజన కాంగ్రెస్ 65వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**షాద్ నగర్ నేటి ప్రభాత సూర్య జోన్ ఇంచార్జ్ (ఆగస్టు 9) :**
యువజన కాంగ్రెస్ 65వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శనివారం యువజన కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. షాద్ నగర్ అసెంబ్లీ అధ్యక్షులు పులిమామిడి రాజేష్ గౌడ్ ఆధ్వర్యంలో షాద్ నగర్ పట్టణంలో యువజన ఆవిర్భావ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందే మోహన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మోహన్ మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ నాయకులు పటిష్టంగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప ప్రేమ్ , అందే శ్రీకాంత్, ఆమేర్, అనిల్ , మహేష్ , శ్రీదర్ , శివ కుమార్, కుమార్, హరీష్ , డేనియల్ , లడ్డూ సాయి , వెంకట్ చారి , మనోహర్, శ్రీను , సురేష్ ,రవి , లడ్డూ ,ప్రదీప్ ,ర్యాకల శ్రీకాంత్ రాహుల్ , అంకిత్ ,తేజ ,అజయ్, రవి తదితరులు పాల్గొన్నారు.

## వాహన తనిఖీల్లో ఆరు క్వింటాళ్ల నల్ల బెల్లం స్వాధీనం

### చింతపల్లి సబ్ ఇన్స్పెక్టర్ ముత్యాల రామ్మూర్తి

**చింతపల్లి –నేటి ప్రభాత సూర్య (ఆగష్టు 9)**
అనుమతులు లేకుండా నల్ల బెల్లం తరలిస్తున్న ఆటోను పట్టుబడి చేసి చింతపల్లి ఠాణాకు తరలించిన సంఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారంతేదీ 09.08 2025 శనివారం తెల్లవారుజామున 5 గంటల సమయంలో పక్కా సమా చారం మేరకు సబ్ ఇన్స్పెక్టర్ తన సిబ్బందితో వెళ్లి పోలేపల్లి రాంనగర్ హైవే మీద వాహనాలతనిఖీ నిర్వహిస్తుండగా టిజి11టి1919 గల ట్రాలీ ఆటోలో ఆరు క్వింటాల నల్ల బెల్లం తరలిస్తుండగా స్వాధీనం చేసుకుని, రమావత్ శివకుమార్ అనే వ్యక్తి నివాసం పెల్లి పాకల గ్రామం కొండమల్లేపల్లి మండలం అత నిపై కేసు నమోదు చేసుకుని, ఆటోను స్టేషన్కు తరలించి దర్యాప్తు చేస్తున్నామని చింతపల్లి సబ్ ఇన్స్పెక్టర్ ముత్యాల రామ్మూర్తి తెలిపారు.

## మందమర్రిలో యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం

**మంచిర్యాల జిల్లా. నేటి ప్రభాత సూర్య ఆగష్టు, 9 మందమర్రి.**
పట్టణంలో శనివారం యూత్ కాంగ్రెస్ 65 వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా కేక్ కోసి యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఆనందంగా జరుపుకున్నారు. ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగాయూత్ కాంగ్రెస్ మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి (ఎలక్టెడ్) నోముల రాజేందర్ గౌడ్, మందమర్రి యూత్ కాంగ్రెస్ మండల వైస్ ప్రెసిడెంట్ (ఎలక్టెడ్ ) మాయ తిరుపతి యాదవ్ మాట్లాడుతూ రాహుల్ గాంధీ ని ప్రధానమంత్రి ని చేయడంలో యూత్ కాంగ్రెస్ కీలక పాత్ర పోషిస్తుందన్నారు. పార్టీని మరింత బలోపేతం చేసి పెద్దపల్లి పార్లమెంట్ స్థానంతో పాటు చెన్నూర్ అసెంబ్లీ స్థానాన్ని మరోసారి గెలిపించుకొని తీరుతా మన్నారు. రాబోయే సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసి ఎలక్షన్లో యూత్ కాంగ్రెస్ కు అవకాశాలు అందివస్తే పోటీచేసి తీరుతామన్నారు. అదే విదంగా స్థానిక ఎన్నికల్లో ప్రతి అభ్యర్థిని కూడా



గెలిపించుకొని తీరుతామన్నారు. అనంతరం పలువురు సీనియర్ నాయకులను యూత్ కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న షాహిద్, భుక్య రాజేష్ నాయక్, జావిద్, చెప్పకుర్తిశశిధర్, రామసాని సురేందర్, చిలుములమహేష్, ధనక్ సూరజ్, ధనక్ రాజేష్, జక్కుల తిరుపతి, కెక్కర్ల శ్రావణ్, మొగిలి నరేందర్, గెల్లు ప్రవీణ్, వికాస్, గట్టు అంకుష్, శ్రీను, మల్లేష్, సునీల్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు

